# వినాయక వ్రతకల్పము



గ్రంథ కర్త
ఆరవెల్లి. హరి వెంకట సత్య సూర్య సాయి మణికంఠ శర్మ
M.A., M.A., M.Ed.
డోలపేట, రాజాం

శ్రీరస్తు

శ్రీ విఘ్నేశ్వరాయ నమః

# వినాయక వ్రతకల్పము

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్,
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే.
సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః,
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో వినాయకః,
ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః,
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంభః స్కంధపూర్వజః,
షోడశైతాని నామాని యఃపఠేచ్ఛృణుయాదపి,
విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా,
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య నజాయతే॥

శుభతిథౌ శోభనముహూర్తే ఆద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేత వరాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరత వర్షే భరతఖండే అస్మిన్ వర్తమానే వ్యావహారిక ప్రభవాది షష్టిసంవత్సరాణాం మధ్యే........సంవత్సరే దక్షిణాయనే వర్షరౌ భాద్రపదమాసే శుక్లపక్షే చతుర్థ్యాం.........వాసరయుక్తాయాం.........శుభనక్షత్ర.........శుభయోగ....... శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం అస్యాం శుభతిథౌ మమ ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థసిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం, సర్వాభీష్ట సిద్ధ్యర్థం, సిద్ధివినాయక ప్రీత్యర్థం ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే.

## అథ షోడశోపచార పూజా

భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణం,
విఘ్నాంధకారభాస్వంతం విఘ్నరాజ మహంభజే.
ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం,
పాశాంకుశ ధరం దేవం ధ్యాయే త్సిద్ధివినాయకం.

ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం,
భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయేత్తం విఘ్ననాయకమ్.
ధ్యాయేద్గజాననం దేవం తప్తకాంచన సన్నిభం,
చతుర్భుజం మహాకాయం సర్వాభరణభూషితం.
శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి.

అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర,
అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భసముద్భవ.
శ్రీ మహాగణాధిపతయే నమః ఆవాహయామి.

మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్నైర్విరాజితం,
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం.
శ్రీ మహాగణాధిపతయే నమః ఆసనం సమర్పయామి.

గౌరీపుత్ర నమస్తేస్తు శంకరప్రియనందన,
గృహాణార్ఘ్యం మయాదత్తం గంధపుష్పాక్షతైర్యుతం.
శ్రీ మహాగణాధిపతయే నమః అర్ఘ్యం సమర్పయామి.

గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్టప్రదాయక,
భక్త్యా పాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన.
శ్రీ మహాగణాధిపతయే నమః పాద్యం సమర్పయామి.

అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణపరిపూజిత,
గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మయా ప్రభో.
శ్రీ మహాగణాధిపతయే నమః ఆచమనీయం సమర్పయామి.

దధిక్షీరసమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం,
మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే.
శ్రీ మహాగణాధిపతయే నమః మధుపర్కం సమర్పయామి.

స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక,
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణగణపూజిత.
శ్రీ మహాగణాధిపతయే నమః పంచామృతస్నానం సమర్పయామి.

## వినాయక వ్రతకల్పము

గంగాదిసర్వతీర్థేభ్య ఆహృతై రమలైర్జలైః,
స్నానం కరిష్యే భగవ న్నుమాపుత్ర నమోస్తుతే.
శ్రీ మహాగణాధిపతయే నమః శుద్ధోదకస్నానం సమర్పయామి.

రక్తవస్త్రద్వయం చారు దేవయోగ్యం చ మంగళం,
శుభప్రదం గృహాణ త్వం లంబోదర హరాత్మజ.
శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి.

రాజితం బ్రహ్మసూత్రం కాంచనంచోత్తరీయకం,
గృహాణ సర్వధర్మజ్ఞ భక్తానా మిష్టదాయక.
శ్రీ మహాగణాధిపతయే నమః యజ్ఞోపవీతం సమర్పయామి.

చందనాగరుకర్పూర కస్తూరీ కుంకుమాన్వితం,
విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్.
శ్రీ మహాగణాధిపతయే నమః గంధాన్ సమర్పయామి.

అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాం స్తండులాన్ శుభాన్,
గృహాణ పరమానంద శమ్భుపుత్ర నమోస్తుతే.
శ్రీ మహాగణాధిపతయే నమః అక్షతాన్ సమర్పయామి.

సుగంధాని సుపుష్పాణి జాజీకుందముఖానిచ,
ఏకవింశతిపత్రాణి సంగృహాణ నమోస్తుతే.
శ్రీ మహాగణాధిపతయే నమః పుష్పాణి పూజయామి.

### అథ అంగపూజ

| | |
|---|---|
| గణేశాయ నమః | పాదౌ పూజయామి |
| ఏకదంతాయ నమః | జానునీ ,, |
| విఘ్నరాజాయ నమః | జంఘే ,, |
| ఆఖువాహనాయ నమః | ఊరూ ,, |
| హేరంబాయ నమః | కటిం ,, |
| లంబోదరాయ నమః | ఉదరం ,, |
| గణనాథాయ నమః | నాభిం ,, |

| | |
|---|---|
| గణేశాయ నమః | హృదయం పూజయామి |
| స్థూలకంఠాయ నమః | కంఠం ,, |
| స్కంధాగ్రజాయ నమః | స్కంధౌ ,, |
| పాశహస్తాయ నమః | హస్తౌ ,, |
| గజవక్త్రాయ నమః | వక్త్రం ,, |
| విఘ్నహంత్రే నమః | నేత్రం ,, |
| శూర్పకర్ణాయ నమః | కర్ణౌ ,, |
| ఫాలచంద్రాయ నమః | లలాటం ,, |
| సర్వేశ్వరాయ నమః | శిరః ,, |
| విఘ్నరాజాయ నమః | సర్వాణ్యంగాని పూజయామి. |

## అథ ఏకవింశతి (21) పత్ర పూజా

| | |
|---|---|
| సుముఖాయ నమః | మాచీపత్రం పూజయామి |
| గణాధిపాయ నమః | బృహతీపత్రం ,, |
| ఉమాపుత్రాయ నమః | బిల్వపత్రం ,, |
| గజాననాయ నమః | దూర్వాయుగ్మం ,, |
| హరసూనవే నమః | దుత్తూరపత్రం ,, |
| లంబోదరాయ నమః | బదరీపత్రం ,, |
| గుహాగ్రజాయ నమః | అపామార్గపత్రం ,, |
| గజకర్ణాయ నమః | తులసీపత్రం ,, |
| ఏకదంతాయ నమః | చూతపత్రం ,, |
| వికటాయ నమః | కరవీరపత్రం ,, |
| భిన్నదంతాయ నమః | విష్ణుక్రాంతపత్రం ,, |
| వటవే నమః | దాడిమీపత్రం ,, |
| సర్వేశ్వరాయ నమః | దేవదారుపత్రం ,, |
| ఫాలచంద్రాయ నమః | మరువకపత్రం ,, |
| హేరంబాయ నమః | సింధువారపత్రం ,, |
| శూర్పకర్ణాయ నమః | జాజీపత్రం ,, |
| సురాగ్రజాయ నమః | గండకీపత్రం ,, |

| | | |
|---|---|---|
| భవక్త్రాయ నమః | శమీపత్రం | .. |
| నాయకాయ నమః | అశ్వత్థపత్రం | .. |
| రసేవితాయ నమః | అర్జునపత్రం | .. |
| పిలాయ నమః | అర్కపత్రం | .. |

శ్రీ గణేశ్వరాయనమః ఏకవింశతిపత్రాణి పూజయామి.

## అథాష్టోత్తర శత (108) నామ పూజా

ఓం గజాననాయ నమః
గణాధ్యక్షాయ నమః
విఘ్నరాజాయ నమః
వినాయకాయ నమః
ద్వైమాతురాయ నమః
ద్విముఖాయ నమః
సురారిఘ్నాయ నమః
మహాగణపతయే నమః
మాన్యాయ నమః
మహాకాలాయ నమః 10
మహాబలాయ నమః
హేరంబాయ నమః
లంబజఠరాయ నమః
హ్రస్వగ్రీవాయ నమః
మహోదరాయ నమః
మదోత్కటాయ నమః
మహావీరాయ నమః
మంత్రిణే నమః
మంగళస్వరూపాయ నమః
ప్రమథాయ నమః 20
ప్రథమాయ నమః
ప్రాజ్ఞాయ నమః

ఓం విఘ్నకర్త్రే నమః
విఘ్నహంత్రే నమః
విశ్వనేత్రే నమః
విరాట్పతయే నమః
శ్రీపతయే నమః
వాక్పతయే నమః
శృంగారిణే నమః
ఓం ప్రముఖాయ నమః 30
సుముఖాయ నమః
కృతినే నమః
సుప్రదీపాయ నమః
సుఖనిధయే నమః
సురాధ్యక్షాయ నమః
బలోత్థితాయ నమః
భవాత్మజాయ నమః
పురాణపురుషాయ నమః
పూష్ణే నమః
పుష్కరోక్షిప్తవారిణే నమః 40
అగ్రగణ్యాయ నమః
అగ్రపూజాయ నమః
అగ్రగామినే నమః
నేత్రకృతే నమః

ఓం చామీకరప్రభాయ నమః
సర్వాయ నమః
సర్వోపన్యాసాయ నమః
సర్వకర్త్రే నమః
సర్వనేత్రే నమః
సర్వసిద్ధిప్రదాయ నమః 50
సర్వసిద్ధయే నమః
పంచహస్తాయ నమః
పార్వతీనందనాయ నమః
ప్రభవే నమః
కుమారగురవే నమః
అక్షోభ్యాయ నమః
కుంజరాసురభంజనాయ నమః
ప్రమోదాయ నమః
ఆశ్రితవత్సలాయ నమః
శివప్రియాయ నమః 60
శీఘ్రకారిణే నమః
శాశ్వతాయ నమః
భవాయ నమః
బ్రహ్మచారిణే నమః
బ్రహ్మరూపిణే నమః
బ్రహ్మవిద్యావిభవే నమః
జిష్ణవే నమః
విష్ణుప్రియాయ నమః
భక్తజీవితాయ నమః
జితమన్మథాయ నమః 70
ఐశ్వర్యకారణాయ నమః
జ్యాయసే నమః
యక్షకిన్నరసేవితాయ నమః

ఓం గంగాసుతాయ నమః
గణాధీశాయ నమః
గంభీరనినదాయ నమః
వటవే నమః
అభీష్టవరదాయ నమః
జ్యోతిషే నమః
భక్తనిధయే నమః 80
భావగమ్యాయ నమః
మంగళప్రదాయ నమః
అవ్యక్తాయ నమః
మోదకప్రియాయ నమః
కాంతిమతే నమః
ధృతిమతే నమః
కామినే నమః
కపిత్థఫలప్రియాయ నమః
అప్రాకృతపరాక్రమాయ నమః
సత్యధర్మిణే నమః 90
శక్త్యై నమః
సరసాంబునిధయే నమః
మహేశాయ నమః
దివ్యాంగాయ నమః
మణికింకిణీమేఖలాయ నమః
సమస్తదేవతామూర్తయే నమః
సహిష్ణవే నమః
సతతోత్థితాయ నమః
విఘాతకారిణే నమః
విశ్వగ్దృశే నమః 100
విశ్వరక్షాకృతే నమః
కల్యాణగురవే నమః

ఓం ఉన్మత్తవేషాయ నమః ఓం సర్వైశ్వర్యప్రదాయ నమః
వరజితే నమః ఆక్రాంతచిదచిత్ప్రభవే నమః
సమస్త జగదాధారాయ నమః శ్రీ విఘ్నేశ్వరాయ నమః 108

శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః
అష్టోత్తర శతనామపూజాం సమర్పయామి.

దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం,
ఉమాసుతం నమస్తుభ్యం గృహాణ వరదో భవ.
ధూప మాఘ్రాపయామి.

సాద్యంత్రివర్తిసంయుక్తం వహ్నినా ద్యోతితం మయా,
గృహాణ మంగళం దీపం మీశపుత్ర నమోస్తుతే.
దీపం దర్శయామి.

సుగన్ధాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్
నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్.
భక్ష్యం భోజ్యంచ లేహ్యంచ చోష్యం పానీయమేవచ,
ఇదం గృహాణ నైవేద్యం మయాదత్తం వినాయక.
నైవేద్యం సమర్పయామి.

సచ్చిదానంద విఘ్నేశ పుష్కలాని ధనానిచ,
భూమ్యాం స్థితాని భగవన్ స్వీకురుష్వ వినాయక.
సువర్ణ పుష్పం సమర్పయామి.

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం,
కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం.
తాంబూలం సమర్పయామి.

సమఘృతవర్తి సహస్రైశ్చ కర్పూరశకలైస్తథా,
నీరాజనం మయాదత్తం గృహాణ వరదో భవ.
నీరాజనం సమర్పయామి.

**మంత్రపుష్పం**

శ్లో. గణాధిప నమస్తేస్తు ఉమాపుత్రాఘనాశన |

వినాయకీశతనయ సర్వసిద్ధిప్రదాయక.

ఏకదంతైక వదన తథా మూషికవాహన |

కుమారగురవే తుభ్య మర్పయామి సుమాంజలిమ్ ||

శ్రీవరసిద్ధివినాయకాయ నమః మంత్రపుష్పం సమర్పయామి.

**ఆత్మప్రదక్షిణం**

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ | తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే ||

పాపోహం పాపకర్మాణాం పాపాత్మా పాప సంభవః | త్రాహిమాం కృపయా దేవ శరణాగతవత్సల||

అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ | తస్మాత్ కారుణ్యభావేన రక్ష రక్ష వినాయక ||

శ్రీవరసిద్ధివినాయకాయ నమః ఆత్మప్రదక్షిణ నమస్కారాం సమర్పయామి

**ప్రార్థన**

శ్లో. నమస్తుభ్యం గణేశాయ నమస్తే విఘ్ననాశన |

ఈప్సితం మే వరం దేహి పరత్ర చ పరాం గతిమ్ ||

శ్లో. వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ |

నిర్విఘ్నం కురు మే దేవ సర్వకార్యేషు సర్వదా ||

**సాష్టాంగ నమస్కారం**

**( భుజం మీది కండువాని నడుముకి చుట్టుకుని సాష్టాంగ నమస్కారం చేయవలెను )**

ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచనా  తథా పదభ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణమోష్టాంగ ముచ్యతే.

శ్రీవరసిద్ధివినాయకాయ నమః  సాష్టాంగ నమస్కారాన్ సమర్పయామి

**పునఃపూజ**

ఛత్రమచ్ఛాదయామి - పుష్పములుంచవలెను.

చామరేణ వీజయామి - పుష్పములుంచవలెను.

నృత్యం దర్శయామి - పుష్పములుంచవలెను.

గీతం శ్రావయామి - పుష్పములుంచవలెను.

ఆందోళికానారోహయామి - పుష్పములుంచవలెను.

గజానారోహయామి - పుష్పములుంచవలెను.

అశ్వానారోహయామి - పుష్పములుంచవలెను.

సమస్త రాజోపచార దేవోపచార,శక్త్యోపచార పూజాన్ సమర్పయామి

**అపరాధ క్షమాపణ**

అపరాధ సహస్రాణి క్రియంతే హర్నిశం మయా దాసోయ మితి మాం మత్వా, క్షమస్వ గణనాయక

ఆవాహనం న జానామి, న జానామి విసర్జనం, పూజాం చైవ న జానామి, క్షమ్యతాం గణనాయక

శ్రీవరసిద్ధివినాయకాయ నమః అపరాధ నమస్కారాన్ సమర్పయామి

(రెండు చేతులు జోడించి వినాయకుడికి నమస్కరించి చెంపలు వేసుకోవాలి)

తరువాత ఈ క్రింది మంత్రాలను చెబుతూ అక్షతలను నీటిలో వదిలిపెట్టాలి

అనేన మయాకృతేన కల్పోక్త ప్రకారేణ గకార గణపతి అష్టోత్తర శతనామ సహిత యథాశక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజనేన భగవాన్ సర్వాత్మకః శ్రీవరసిద్ధివినాయక సుప్రీతః సుప్రసన్నః వరదో భవతు

**ఉద్వాసన**

యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః తాని ధర్మాణి ప్రథమా న్యాసన్
తే హ నాకం మహిమాన స్సచంతే యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః.
(అని చెప్పి దేవుని ఈశాన్య దిశగా కదపవలెను.)

# వినాయకుని దండకము

శ్రీ పార్వతీపుత్ర లోకత్రయీస్తోత్ర సత్పుణ్య చారిత్ర భద్రేభవక్త్రా మహాకాయ కాత్యాయనీనాథ సంజాత స్వామీ శివా సిద్ధివిఘ్నేశ నీ పాదపద్మంబులన్ నీదుకంఠంబు నీబొజ్జ నీమోము నీ మౌళి బాలేందుఖండంబు నీనాల్గు హస్తంబులు న్నీకరాళంబు నీ పెద్దవక్త్రంబు దంతంబు నీ పాద హస్తంబు లంబోదరంబున్ సదామూషికాశ్వంబు నీ మందహాసంబు నీ చిన్ని తొండంబు నీ గుజ్జు రూపంబు నీ శూర్పకర్ణంబు నీ నాగయజ్ఞోపవీతంబు నీ భవ్యరూపంబు దర్శించి హర్షించి సంప్రీతి మ్రొక్కంగ శ్రీగంధమున్ గుంకుమం బక్షతల్ జాజులున్ చంపకంబుల్ తగన్ మల్లెలున్ మొల్లలు న్మంచి చేమంతులున్ తెల్ల గన్నేరులున్ మంకెనల్ పొన్నలున్ పువ్వులున్మంచి దూర్వంబులం దెచ్చి శాస్త్రో క్తరీతి న్సమర్పించి పూజించి సాష్టాంగమున్ జేసి విఘ్నేశ్వరా నీకు టెంకాయ పొన్నంటి పండ్లున్ మరిస్మంచివౌ ఇక్షుఖండంబులున్ రేగుబండ్లప్పడాల్ వడల్ నేతి బూరెల్ మరిన్ గోధుమప్పంబుల్ న్వడల్ పున్గులన్ గారెలున్ చొక్కమౌ చల్మిడిన్ బెల్లమున్ తేనెయుం జున్ను బాలాజ్యమున్నాను బియ్యంబు చామ్రంబు బిల్వంబు కుడుముల్ వడపప్పు పానకంబున్ మేల్ బంగరున్ బళ్లెమందుంచి  నైవేద్యమునర్పించి నీరాజనంబున్ నమస్కారముల్జేసి విఘ్నేశ్వరా నిన్ను బూజింపకే యన్యదైవంబులన్ బ్రార్థన ల్చేయుటల్ కాంచనం బొల్లకే యిన్ముదా గోరుచందంబు గాదే! మహాదేవ యో భక్తమందార యో సుందరకార యో భాగ్య గంభీర యో దేవచూడామణీ లోకరక్షామణి బంధుచింతామణి స్వామి నిన్నెంచ నేనంత నీ దాస దాసాది దాసుండ శ్రీ దొంత రాజాన్వయుండ రామాభిధానుండ నన్నిప్పుడు చేపట్టి సుశ్రేయునిం జేసి శ్రీమంతుగన్ జూచి హృత్పద్మ సింహాసనారూఢతన్ నిల్పి కాపాడుటే కాదయ నిన్ గొల్చి ప్రార్థించు భక్తాళికిన్ కొంగు బంగారమై కంటికిన్ రెప్పవై బుద్ధియున్ విద్యయున్ పాడియున్ బుత్రపౌత్రాభివృద్ధిన్ దగన్ గల్గగా జేసి పోషించు మంటిన్ గృపన్ గావుమంటిన్ మహాత్మా యివే వందనంబుల్ శ్రీగణేశా నమస్తే నమస్తే నమః

# విఘ్నేశ్వరుని మంగళ హారతులు

శ్రీ శంభుతనయునకు సిద్ధిగణనాథయనకు వాసిగల దేవతా వంద్యునకును - ఆనరస
విద్యలకు ఆదిగురువైనట్టి భూసురోత్తమ లోకపూజ్యునకును - జయ మంగళం ||

నేరేడు మారేడు నెలవంక మామిడి దుర్వార చెంగల్వ ఉత్తరేణు వేఱువేఱుగ దెచ్చి
వేడ్కతోబూజింతు పర్వమున దేవగణపతికి నిపుడు జయ మంగళం ||

సుస్థిరముగా భాద్రపద శుద్ధచవితియందు పొసగ సజ్జనులచే పూజ గొనుచు శశి
జూడరాదన్న జేకొంటి నొక వ్రతము పర్వమున దేవగణపతికి నిపుడు జయ మంగళం||

ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య ఉండ్రాళ్లమీదికి దండు పంపు |కమ్మని
నెయ్యియును కడయ ముద్దపప్పును బొజ్జవిరుగగ దినుచు పొరలుకొనుచు - జయ
మంగళం||

వెండి పళ్ళెములోన వేయివేల ముత్యాలు కొండలుగ నీలములు కలయబోసి మెండగను
హారమును మెడనిండ వేసుకొని దండిగ నీకిత్తు ధవళారతి - జయ మంగళం||

పువ్వులను నిను గొల్తు గంధాల నిను గొల్తు కస్తూరిని |ఎప్పుడు నిను గొల్తు
ఏకచిత్తమ్మున
పర్వమున దేవగణపతి నిపుడు జయ మంగళం||
ఏకదంతంబున ఎల్లగజవదనంబు బాగైన తొండంబు వలపు కడుపు |జోకయిన
మూషికము పరగునెక్కాడుచు భవ్యుడగు దేవగణపతికి నిపుడు జయ మంగళం||

మంగళము మార్తాండతేజునకు మంగళము సర్వజ్ఞవందితునకు
|మంగళము ముల్లోక మహితసంచారునకు మంగళము దేవగణపతికి
నిపుడు జయ మంగళం నిత్య శుభ మంగళం||



# వినాయక వ్రత కథా ప్రారంభము

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుండగు భగవంతుని సృష్టిని శ్రేష్ఠమగు ఈ భరతఖండమున నుత్తరభాగమునందు ఆర్యావర్తమను పుణ్యభూమి యొప్పుచుండు. అందు కల్హార కేదార కరవీర జాజి విరజాజి జపా పాటలీ కేతకీ నాగ పున్నాగ మల్లికా మతల్లికా కుంద కురవక మందార చంపక చాంపేయా ద్యనేక పుష్పరాజి విరాజితమును, సాల రసాల తాలహింతాల తమాల తక్కోల చూత పూగ వకుళ అశోక కపిత్థాశ్వత్థప్లక్ష కాద్యనేక వృక్ష శోభితంబును, హంస కారండవ చక్రవాక జలకుక్కుట కోకిలాద్యనేక పక్షికృత కోలాహల నివహంబును, నిర్మల ప్రవాహ రమణీయ సరోవరయుక్తంబును, ప్రాణాయామ ప్రత్యాహార ధ్యానధారణ సమాధ్యష్టాంగ యోగ నిష్ఠాగరిష్ఠ హరి హర పూజా మకరంద పానానంద తుందిల హృదయారవింద మౌనివర్య దివ్యాశ్రమ విలసితంబునగు నైమిశారణ్యంబు వెలయుచుండు. అందనేక ధర్మశాస్త్ర పురాణేతిహాసంబుల జెప్పు పౌరాణికుండగు సూతుండు శౌనకాది మునుల కనేక శాస్త్రంబులు బోధించుచుండును. ఇట్లుండ చంద్రవంశంబునందు బుట్టిన ధర్మరాజు దైవయోగమువలన జ్ఞాతులచే రాజ్యమును పోగొట్టుకొని అనేక వృక్ష పక్షి మృగంబులుగల ఆ యడవి ప్రవేశించి, అందు వాయు భక్షకులగను, పర్ణ భక్షకులుగను తపంబు చేయుచుండెడి మహాత్ములగు ఋషులం జూచుచు సూతునియొద్దకు పోయి భార్యానుజులతోడ నమస్కరించి ధర్మజుం డిట్లనియె: ఓ మహాత్మా! మేము జ్ఞాతులచే రాజ్యమును, సంపత్తును గోలుపోయి వచ్చినారము. మీ దర్శన మాత్రంబున సకల పాపంబులు నశించె. మా యందు కృప గలిగి మఖిల రాజ్యాదులు గలుగునట్టి యొక వ్రతం బాన తీయవలయునని వేడగా సూతుం డిట్లనియె :

ధర్మరాజా! సమస్త పాపంబులం పోగొట్టి పుత్రపౌత్రాభి వృద్ధింజేయు రహస్యమైన యొక వ్రతము గలదు. దానిని తొల్లి సాంబశివుండు కుమార స్వామి కుపదేశించె. అదెట్లనిన ప్రథమగణాధిప సేవితంబును నానారత్న విభూషితంబునగు కైలాస పర్వతంబు నందలి మందారవృక్ష సమీపంబున

స్వర్ణసింహాసనమువందు పరమశివుండు కూర్చుండి యుండునెడ షణ్ముఖుం డేతెంచి యిట్లనియె. ఓ నీలకంఠా! లోకంబున నుండు మనుజులే వ్రతంబు చేసినట్లైన పుత్రపౌత్రాదుల జెంది సుఖంబుగా నుందురో అట్టి వ్రతంబును జెప్పుమనిన శివుండు "ఓ కుమారస్వామీ! ఆయువును సర్వసంపత్తును వృద్ధి జేసెడి వినాయకవ్రతం బొకటి కలదు. ఆ వ్రతంబును భాద్రపద మాస శుక్లపక్ష చవితినాడు ప్రాతఃకాలమున స్నానముచేసి శుచిర్భూతుండై నిత్యకర్మముల నెరవేర్చుకొని తన శక్తికొలది బంగారుతోనైనను, వెండితోనైనను, లేక మట్టితో నైనను విఘ్నేశ్వర ప్రతిమనుచేసి గృహోత్తర ప్రదేశమున మంటపం బేర్పఱచియందు పండ్లుగాని, బియ్యముగాని పోసి అష్టదళపద్మం బేర్పఱచి గణేశప్రతిమను ప్రతిష్ఠించి శ్వేతగంధాక్షత పుష్పాదులచే పూజించి ధూప దీపములు సమర్పించి కుడుములు మొదలైన పిండి వంటలు, టెంకాయలు, అరటిపండ్లు, నేరేడుపండ్లు, చెఱకు మొదలైన ఫలములను ప్రత్యేకముగా దినుసుకు నిరువదియొక్కటి ప్రకారము నైవేద్యముచేసి, నృత్యగీత వాద్య పురాణ పఠనాదులతో గణపతిపూజ సమాప్త మొందించి, యథాశక్తిగా వేద విదులయిన బ్రాహ్మణులకు తాంబూల దక్షిణ లిచ్చి బంధువులతోడ ఘృతపక్వము లైన భక్ష్యభోజ్యాదులచే భుజింపవలయును. ఈ ప్రకారం బెవ్వడు గణపతి సేవ చేయుచున్నాడో వానికి గణపతి వరప్రసాదమువలన సకల కార్యములు సిద్ధించును. ఇందుకు సంశయము లేదు.

"మరునా డుదయమున నిద్రలేచి స్నానాదులం గావించి పునః పూజ యొనర్చి వారివారి విభవానుసారము గణనాథునికి మౌంజీకృష్ణాజిన దండ యజ్ఞోపవీత కమండలు వస్త్రములను సమర్పించి, పురోహితులకు వస్త్రమాల్య దక్షిణతాంబూలముల నిచ్చి, ఇతర విప్రులను దక్షిణతాంబూల భోజనాదులచే తృప్తులం జేయవలయును. కుమారస్వామీ! వ్రతములలో నుత్తమంబైన యీ వ్రతరాజము మూడు లోకముల యందును ప్రసిద్ధిజెంది గరుడ, గంధర్వ, కిన్నర కింపురుషాదులచే సదా యాచరింపబడిన" దని స్కందునకు పరమ శివుండు ఉపదేశించెను.

కావున ఓ ధర్మరాజా! నీవును ఈ వ్రతమును చేసితివేని శత్రువులను జయించి సుఖముగ నుందువు. మరియు తొల్లి ఈ వ్రతమును దమయంతి

ఆచరించి నలమహారాజును పెండ్లాడెను. శ్రీ కృష్ణుం డాచరించి శమంతకమణి తోడం జాంబవతినిం బొందెను. అదెట్లనిన సత్రాజిత్తను నరేంద్రుండు సూర్యుని వరముచే శమంతకమణిని బొంది శ్రీకృష్ణ దర్శనార్థమై ద్వారకకుం బోవ, సూర్యునివలె ప్రకాశించుచున్న శమంతకమణిని శ్రీ కృష్ణుం డడుగగా, దానిని సత్రాజిత్తు ఇవ్వక తన యూరికిం బోయె, పిదప సత్రాజిత్తు తమ్ము డా మణి ధరించుకొని వేటకుం బోయె. అచట నొక సింహమును జాంబవంతుడు హతం బొనర్చి ఆ మణిని తన గుహకుం దీసికొనిపోయె. ఈ సంగతి లోకులకు దెలియమించేసి శ్రీకృష్ణుండు సత్రాజిత్తుని తమ్మునిం దునిమి శమంతకమణి నపహరించెనని చెప్పుకొనుచుండ, శ్రీకృష్ణుడు తాను వినాయకునిచే శపింపబడిన చవితిచంద్రుని క్షీరఘటమునందు జూచుటచే తన కిట్టి యపవాదము సంభవించెనని బలభద్రులతో జెప్పె.

అతండు చవితి చంద్రునకు వినాయకుం డేల శాపం బిచ్చెనని యడుగ కృష్ణమూర్తి యిట్లనియె: "అన్నా! కైలాసమున ఒకనాడు వినాయకుండు కుబ్జరూపధరుండయి ప్రకాశించుచుండ నతనిం చూచి చంద్రుండు నవ్వె. అంత వినాయకుండు చంద్రునిం జూచి "ఓరీ! నిన్ను ఈ చవితి దినమున నెవ్వ రేనియుం జూచిరేని వారి కపవాదము సిద్ధించునని" శపింప చంద్రుం డతి దీనుండై ప్రార్థింప, వినాయకుండు స్కందునకు సాంబశివుం డానతిచ్చిన ప్రకారము భాద్రపద శుద్ధచతుర్థి దినమందు నన్ను యథావిధి నర్చించి వ్రతము సలిపిరేని అట్టివారికి సంభవించిన యపవాదము తొలగి, శత్రుజయమును, మోక్ష సామ్రాజ్యసిద్ధియు, పుత్రపౌత్ర గోమహిష్యాభివృద్ధియుం గలుగునని వినాయ కుండు చంద్రునకుం జెప్పె. అంత చంద్రుండు మొదలగు వారీ వ్రతమును చేసిరని" కృష్ణుండు బలభద్రులతో జెప్పె. బలభద్రుండు తన పురమునం దెల్ల వారిచే నా వ్రతము సల్పునటులం జేసి, దానును, కృష్ణమూర్తియు సదా ఆ వ్రతం బొనర్చి వినాయకుని ప్రసాదముచే జాంబవంతుని చెంతకుం బోవ నతండు జాంబవతియను తన కూతురును కృష్ణమూర్తి కిచ్చి వివాహము చేసి, శమంతకమణిని గూడ నొసంగిన, నా రత్నమును వాసుదేవుండు సత్రాజిత్తున కిచ్చిన, నతండు సత్యభామ యను కూతురు నివ్వగా, దానిని వివాహమాడి కృష్ణుడు సుఖముగ నుండె.

మఱియు వృత్రాసురుని హతం బొనర్చినపు డింద్రుండును, సీతాదేవిని వెదకునపుడు శ్రీరాముండును, గంగను భూమికి తెచ్చునపుడు భగీరథుండును, నమృతోత్పాదనము సేయునపుడు దేవాసురులును, కుష్ఠవ్యాధి నివృత్తికొరకు సాంబుండును వినాయక వ్రతమును జేసిరని నుడివిన, ధర్మరాజును నీ వ్రతము సలిపి శత్రువుల జయించి రాజ్యము నొంది సుఖముగ నుండె.

కావున మనస్సున తలచిన కార్యము లన్నియు వినాయక వ్రతము సలుపుట వలన సిద్ధించుటచే గణేశుడు సిద్ధివినాయకుం డని ప్రసిద్ధి జెందె। విద్యారంభకాలమున పూజించిన విద్యాలాభంబు గలుగును. పుత్రార్థ కాముకులు పుత్రార్థములను బడయుదురు. విధవ పూజించెనేని మఱి ఏ జన్మయందును వైధవ్యమును పొందదు. కావున బ్రహ్మ క్షత్రియ వైశ్యశూద్రులు యథా విధిగా నీ వ్రతం బాచరించిన శ్రీ గణపతి యనుగ్రహమున సకలైశ్వర్యములం బొంది సుఖముగ నుందురు.

వినాయక వ్రతకల్పకథ సమాప్తము.


శ్రీ రాజరాజేశ్వరి దేవ్యై నమః
శ్రీ రాజరాజేశ్వరి జ్యోతిష్యాలయం
వేదమూర్తులు
బ్రహ్మ శ్రీ రంప. వరహానరసింహేశ్వర శర్మ గారు
Door. No:-4-9-42,మారుతీనగర్ 1వ వీధి,
Opp check post, డోలపేట,
రాజాం-532127,శ్రీకాకుళం జిల్లా.
Ph. No:-
9866053136,9573384227,9533120031
Email:- aharisharma@gmail.com
Facebook:-harisharmaaravilli@gmail.com